

మరిపెడలో జమ్మిచెట్టు వద్ద పూజలు చేస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్

సంబురంగా దసరా

- పలు ప్రాంతాల్లో రావణవధ
- మానుకోటలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి
- మరిపెడలో రాంచందర్ నాయక్, తొర్రూరులో యశస్వినిరెడ్డి హాజరు
- జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆయుధ పూజ



మహబూబాబాద్ హన్మంతునిగడ్డ దసరా ఉత్సవాల్లో దగ్ధమవుతున్న రావణుడి బొమ్మ

జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 13 : జిల్లా వ్యాప్తంగా శనివారం విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మానుకోట పట్టణంతో పాటు మునిసిపల్, అన్ని మండలకేంద్రాలు, గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు ఆనందోత్సహాల నడుమ జరుపుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలో ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొన్నారు. మరిపెడ మండల పరిషత్ ఆవరణలో నిర్వహించిన సంబురాల్లో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ హాజరయ్యారు. తొర్రూరు యతి రాజరావుపార్కులో నిర్వహించిన వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో హన్మంతునిగడ్డ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రావణవధ కార్యక్రమానికి హాజరైన మురళీనాయక్, తక్కెళ్లపల్లి రవీందర్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజ నిర్వహించి, ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రావణవధ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన గుర్తుగా దసరా పర్వదినాన్ని జరుపుకుంటామని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలన్నారు. భవిష్యత్‌లో మానుకోట పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుకుందామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ మహబూబాబాద్ విద్య, వైద్య రంగంలో ముందుంటుందని ప్రజలు ఈ సదావకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ సతీమణి భూక్య ఉమ, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సతీమణి సంధ్యారాణి, సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి, వార్డు కౌన్సిలర్లు నిమ్మల శ్రీనివాస్, ఎడ్ల వేణు, గోగుల అనూరాధ, బుజ్జి వెంకన్న, ఆరెంపుల విజయ, మునిసిపల్ డీఈ ఉపేందర్, సిబ్బంది సింగు రమేష్, కిశోర్‌కుమార్, శ్రీనివాస్, దాసరి ప్రసాద్ పాల్గొన్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, వేణుగోపాల స్వామి ఆలయం ఎదుట నిర్వహించిన జమ్మిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ దంపతులు ఆయుధ పూజలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్‌ఐలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.



తొర్రూరు యతిరాజారావు పార్కులో రావణవధను చేపడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని



మహబూబాబాద్ హన్మంతునిగడ్డ దసరా ఉత్సవాల్లో జమ్మిపూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు



హన్మంతునిగడ్డలో దసరా వేడుకలకు హాజరైన ప్రజలు



జిల్లా పోలీస్ ఆఫీసులో ఆయుధపూజలో పాల్గొన్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



కురవి వీరభద్రస్వామి ఆలయంలో జమ్మిచెట్టు వద్ద పూజ నిర్వహిస్తున్న అర్చకులు



వివిధ మండలాలో..

మరిపెడ మునిసిపల్ కేంద్రంలో జరిగిన దసరా ఉత్సవాల్లో డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచందర్‌నాయక్ పాల్గొని, జమ్మిచెట్టు వద్ద శమిపూజలు నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి పట్టుచీర, ముక్కుపుడక, హుండీ వేలం పాటదారులకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకుడు వంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీర్‌రెడ్డి, తాజొద్దీన్, బలుమల్లు, అఫ్జల్, అప్సర్, గుండగాని వేణు, వెంకన్న, బిక్షపతి పాల్గొన్నారు.

- నర్సింహులపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.
- తొర్రూరులో మునిసిపల్ కేంద్రంలోని యతిరాజారావు పార్కులో ఓట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి హాజరై వేడుకలు ప్రారంభించారు. రావణవధను చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.నిరంజన్‌రెడ్డి, ఎ.నరేందర్‌రెడ్డి, జె.సురేందర్‌రెడ్డి, రాంచంద్రయ్య, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, కిషన్‌యాదవ్, తిరుపతిరెడ్డి, బాపిరెడ్డి పాల్గొన్నారు.
- డోర్నకల్ మునిసిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు దసరా వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాజేష్, ఎస్సై వంశీధర్ సిబ్బందితో కలిసి ఆయుధపూజ నిర్వహించారు. డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో రైల్వే క్రూ బుకింగ్ లాబీలో దసరా పండుగను నిర్వహించారు.
- దంతాలపల్లి మండల కేంద్రంతో పాటు దాట్ల, పెద్దముప్పారం, దొనకొండ, బొడ్లడ గ్రామాల్లో రావణవధ నిర్వహించారు. మండల కేంద్రంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ పాల్గొన్నారు.
- కేసముద్రం స్టేషన్, ఉప్పరపల్లి, కల్వలతో పాటు మరికొన్ని గ్రామాల్లో శనివారం రాత్రి రావణవధను ఘనంగా నిర్వహించారు. ఆయా వేడుకల్లో భట్టు శ్రీను, జాటోతు హరీష్‌నాయక్, ముత్యాల శివకుమార్, తాడబోయిన శ్రీశైలం, గండి శ్రీనివాస్, లింగాల పిచ్చయ్య, చక్కల కట్టయ్య, మాచర్ల వీరస్వామి, ఎదునూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.
- కురవిలో దసరా వేడుకలను పురస్కరించుకుని గ్రామ నడిబొడ్డున ముదిరాజ్ వేడుకలను ప్రారంభించిన అనంతరం ప్రజలు గ్రామశివారులో ఉన్న

మిగతా 8వ పేజీలో..

ఉదయ్‌చందర్ కుటుంబానికి అండగా ఉంటాం

పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క



చుక్కల ఉదయ్‌చందర్ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క

మహబూబాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చుక్కల ఉదయ్‌చందర్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఉదయ్‌చందర్ దశ దినకర్మకు హాజరయ్యారు. రాష్ట్రప్రభుత్వ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి చుక్కల ఉదయ్‌చందర్ చిత్రపటం వద్ద నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూఉదయ్‌చందర్ ప్రజాసమస్యల పరిష్కారం కోసంఎప్పుడు ముందుండేవారని పేర్కొన్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటు అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ జాటోతు రాంచందర్‌నాయక్, ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు భూక్య మురళీనాయక్, గండ్ర సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు ఘనపురపు అంజయ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్‌పాష, మునిసిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి, చల్లా లింగారెడ్డి, దస్రునాయక్, ఓంనారాయణలోయ, చౌడరపు మోహన్‌రావు, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సీపీఎం మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య, ఎడ్ల వేణు, రమేష్, మార్నేని రఘు, రమేష్‌నాయక్, బండి వెంకట్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, హెచ్.వెంకటేశ్వర్లు, బీరం సంజీవరెడ్డి పాల్గొన్నారు.



- జలవిహారంలో హంస వాహనంపై అమ్మవారు
- నిజరూప దర్శనంలో భద్రకాళి
- దసరా వేళ పోటెత్తిన భక్తులు
- హాజరైన మంత్రి సురేఖ, కలెక్టర్

అలరించిన తెప్పోత్సవం

వరంగల్ కల్చరల్, అక్టోబరు 13: భద్రకాళి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా తెప్పోత్సవం జరిగింది. భద్రకాళి చెరువులో ప్రత్యేకంగా అందంగా ముస్తాబు చేసిన తెప్పపైకి వెళ్లి అక్కడ ప్రత్యేక వేదికపై ప్రతిష్ఠించిన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత తెప్ప చెరువులో సుమారు అరగంట పాటు తిప్పిన తర్వాత ఒడ్డుకు తీసుకువచ్చారు. హంస వాహనంలో అమ్మవారు కొలువు తీరి ఉండగా జరిగిన తెప్పోత్సవాన్ని తిలకించేందుకు వేలాది మంది హాజరయ్యారు. అంతకు ముందు చెరువు ఒడ్డున ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకుడు భద్రకాళి శేషు పూజలు నిర్వహించారు. తెప్పోత్సవంలో పాల్గొన్న అతిథులను సత్కరించారు. విజయదశమిని పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి ఉదయం సామ్రాజ్య పట్టాభిషేకం, చక్రస్నానం అనంతరం ధ్వజారోహణం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, వ్యాపారవేత్త వద్దిరాజు వెంకటేశ్వర్‌రావు, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ రామల సునీత, వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ తదితరు హాజరయ్యారు. దసరా సందర్భంగా ఉదయం4 నుంచి రాత్రి వరకు ఆలయానికి భక్తులు పోటెత్తారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలి రావడంతో క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి. సర్వదర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పట్టింది. వీఐపీల తాకిడి పెరగడంతో భక్తులు ఇబ్బందిపడ్డారు. కాగా, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు తరలి వచ్చిన భక్త జనులకు సౌకర్యాలు కల్పించి ఉత్సవ నిర్వహకులు, వివిధ శాఖల అధికారులకు ఆలయ ఈవో శేషు భారతి కృతజ్ఞతలు తెలిపారు.



పూజ కార్యక్రమాల్లో మంత్రి కొండా సురేఖ

కుటుంబ కలహాలతో గన్‌తో కాల్చుకుని..

ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆత్మహత్య

- జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘటన
- స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్



గుడిబోయిన శ్రీనివాస్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 13 : కుటుంబ కలహాలతో ఏఆర్ కానిస్టేబుల్ గుడిబోయిన శ్రీనివాస్ (59) ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లో స్ట్రాంగ్‌రూం వద్ద తన గన్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గోపాల్‌రావునగర్ కాలనీకి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గుడిబోయిన శ్రీనివాస్‌కు అతని భార్య విజయలక్ష్మి మధ్య జరిగిన గొడవలతో పదేళ్ల క్రితం కుమారుడు సుశాంత్‌ను తీసుకుని హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే ఉంటోంది. శ్రీనివాస్ మహబూబాబాద్‌లో తల్లిదండ్రుల వద్ద ఉంటూ విధులు నిర్వహిస్తున్నాడు. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండడంతో మనస్తాపానికి గురైన శ్రీనివాస్ తనగన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. శ్రీనివాస్ 1990 సంవత్సరంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి జిల్లా ఏర్పడిన తర్వాత హన్మకొండ నుంచి మహబూబాబాద్ పోలీస్ కార్యాలయానికి 2016లో బదిలీపై వచ్చాడు. 2018లో హెడ్ కానిసేబుల్‌గా పదోన్నతి పొంది, గతనెల నుంచి కలెక్టరేట్ కార్యాలయంలోని స్ట్రాంగ్‌రూం వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. శ్రీనివాస్ సహ ఉద్యోగి దాము భోజనం విరామ సమయంలో ఇంటికి వెళ్లాడు. ఎవరూ లేని సమయంలో ఆదివారం సాయంత్రం 4.40 గంటల ప్రాంతంలో శ్రీనివాస్ తనగన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దాము మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వెళ్లి వచ్చే సరికి శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని విగత జీవిగా పడి ఉండడంతో వెంటనే జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్‌తో పాటు డీఎస్పీ తిరుపతిరావుకు సమాచారం అందించాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ, అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, డీఎస్పీ తిరుపతిరావు ఘటనా స్థలానికి వెళ్లి శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్న తీరును పరిశీలించారు. మృతుడు శ్రీనివాస్‌కు భార్య విజయలక్ష్మి, కుమారుడు సుశాంత్ ఉన్నారు. శ్రీనివాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



గన్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాస్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్

ఘనంగా దుర్గామాత శోభాయాత్ర

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 13 : జిల్లా వ్యాప్తంగా ఈనెల 3న దేవీ శరన్నవనవరాత్రుల్లో భాగంగా స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికలు, ఆలయాల్లో దుర్గామాతను ప్రతిష్ఠించారు. తొమ్మిది రోజుల పాటు రోజుకో అలంకరణలో పూజలందుకున్న అమ్మవారి వద్ద ప్రతీరోజు పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా శనివారం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై దుర్గామాత విగ్రహాలను పురవీధుల్లో ఊరేగిస్తూ నిర్వాహకులు, యువకులు నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల నడుమ నిమజ్జనం చేశారు. పట్టణంలో ఏర్పాటు చేసినదుర్గామాత అమ్మవారి విగ్రహాలను మున్నేరు వాగులో నిమజ్జనం చేశారు.

- కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని వేదపండితులు కురవి పెద్దచెరువులో నిమజ్జనం చేశారు. కురవి యూత్ వాయిస్ ఆఫ్ బస్టాండ్ బలగం, సహ గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను కురవి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సంగెం భరత్, గంగరబోయిన కృష్ణ, దుడ్డెల వినోద్, కాకి వెంకట్‌రెడ్డి, సంగెం నాగరాజు పాల్గొన్నారు.



మహబూబాబాద్ బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథి



మహబూబాబాద్‌లో దుర్గామాత నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న మార్వాడీ మహిళామంచ్, మార్వాడీ యువమంచ్ బాధ్యులు



కురవి చెరువు వద్ద దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న యువకులు

కొండా వర్సెస్ రేవూరి

ఫ్లెక్సీ ఏర్పాటులో తలెత్తిన వివాదం

- ఆటోలో పోలీసు స్టేషన్‌కు చేరుకున్న మంత్రి సురేఖ
- తన అనుచరులను కొట్టారని పోలీసులపై మంత్రి ఫైర్
- సీఐ, ఏసీపీ, డీసీపీలను రిలీవ్ చేయాలని సీపీకి ఫోన్
- గీసుగొండ కాంగ్రెస్‌లో భగ్గుమన్న విభేదాలు
- కొనసాగిన ఉద్రిక్తత

8

యువతిని వేధించిన వ్యక్తికి దేహశుద్ధి

హనుమకొండ బస్టాండ్‌లో ఘటన

బాలసముద్రం, అక్టోబరు 13: మద్యం మత్తులో యువతిని వేధించిన ఓ వ్యక్తికి దేహశుద్ధి చేసిన ఘటన హనుమకొండ బస్టాండ్‌లో శనివారం రాత్రి జరిగింది. ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బంది, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు జిల్లాకు చెందిన ఓ యువతి హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో నర్సుగా పని చేస్తున్నది. దసరా పండుగ కోసం సొంత ఊరు ములుగుకు వెళ్లేందుకు బస్సులో హనుమకొండకు చేరుకుంది.

ములుగుకు వెళ్లే బస్సు కోసం వేచి ఉండగా తనతో రావాలంటూ ఆ వ్యక్తి వేధించాడు. విషయాన్ని అక్కడి సెక్యూరిటీ సిబ్బంది, ప్రయాణికుల వద్ద యువతి గోడు వెల్లబోసుకుంది. దీంతో అక్కడి వారు ఆ వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఆ వ్యక్తి వివరాలను సెక్యూరిటీ సిబ్బంది ఆరా తీశారు. అతడు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నట్లు తెలుసుకున్నారు. ఆ వ్యక్తి మద్యం మత్తులో ఉండడంతో పూర్తి వివరాలు సేకరించలేకపోయారు. అతడిపై చర్యలు తీసుకోవాలని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అంబరాన్నంటిన దసరా వేడుకలు



వరంగల్ ఉర్సు రంగలీలా మైదానంలో రావణ వధ వేడుకలను తిలకిస్తున్న ప్రజలు



వరంగల్ ఉర్సు రంగలీలా మైదానంలో రావణ వధ వేడుకల్లో మాట్లాడుతున్న నగర మేయర్ గుండు సుధారాణి





రంగలీలా మైదానంలో నృత్యం చేస్తున్న దృశ్యం



మహబూబాబాద్ జిల్లా గూడూరులో దసరా ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మురళీనాయక్, జాటోతు హుస్సేన్‌నాయక్



హనుమకొండ పద్మాక్షి ఆలయం వద్ద రావణ ప్రతిమకు నిప్పంటిస్తున్న ఎమ్మెల్యే నాయిని



ఉర్సు రంగలీలా మైదానంలో మిరుమిట్లు గొల్పుతున్న తారాజువ్వలు



హనుమకొండ పద్మాక్షి ఆలయం వద్ద నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు



మెడకు తాడు బిగించి చంపి

- గరిటతో మృతదేహం మర్మాంగాలను కాల్చిన భార్య
- పెనుగొండలో భర్తను హత్య చేసిన భార్య, అత్త, బావమరిది
- పోలీసులకు సమాచారం అందించిన ఆటోడ్రైవర్
- వీడిన కడప జిల్లా వాసి హత్య కేసు మిస్టరీ

కేసముద్రం, అక్టోబరు 13: కేసముద్రం మండలం పెనుగొండలో ఆంధ్రప్రదేశ్‌లోని కడప పట్టణానికి చెందిన లక్కే ప్రశాంత్(30)ను ఆయన భార్య, అత్త, బావమరిది కలిసి తాడుతో ఉరివేసి చంపారు. భర్తను చంపిన అనంతరం అతనిపై కసితీరక అట్ల గరిటను వేడిచేసి మర్మాంగాలను భార్య కాల్చింది. ప్రశాంత్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం విదితమే. ఈ కేసులో విచారణ అనంతరం మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌చార్జ్ గూడూరు సీఐ బాబురావు తెలిపిన ప్రకారం... ఏపీలోని కడప జిల్లాకు చెందిన లక్కే ప్రశాంత్, అదే జిల్లా సింహాద్రిపురం మండలం చెవ్వారిపల్లి గ్రామానికి చెందిన అమీనా ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు సంతానం. ఉపాధి కోసం కడప నుంచి నాలుగు నెలల క్రితం భార్య, పిల్లలతో కలిసి ప్రశాంత్ పెనుగొండలో భవన నిర్మాణ పని చేసేందుకు వచ్చాడు. అమీనాకు రెండో పెళ్లి కావడంతో భర్త ప్రశాంత్ అనుమానిస్తూ పిల్లలు నాకు పుట్టలేదు అంటూ నిత్యం మద్యం సేవించి వచ్చి ఆమెను కొడుతుంటాడు. ఈ క్రమంలో తనను నిత్యం శారీరక, మానసిక హింసకు గురిచేస్తున్నాడని, ఇదే గ్రామంలో ఉంటున్న కడప జిల్లా పులివెందుల మండలం ఎర్రగుడిపల్లికి చెందిన అమీనా తల్లి కడియాల నూర్జహాన్, సోదరుడు కడియాల అమర్‌భాషాలకు తన గోడు వెల్లబోసుకుంది.



ప్రశాంత్ మృతదేహం

ప్రశాంత్ తనను, పిల్లలను, అవసరమైతే మిమ్మల్ని కూడా చంపుతానని బెదిరిస్తున్నాడని అమీనా తల్లి, సోదరునికి తెలిపింది. ఈ క్రమంలో ప్రశాంత్‌ను చంపాలని ముగ్గురు కలిసి నిర్ణయించుకొని ఈనెల 10న అర్ధరాత్రి దాటిన తర్వాత 2.30 గంటల ప్రాంతంలో తాడుతో ప్రశాంత్ మెడకు ఉరిపెట్టి చంపారు. అయినా కసి తీరక అమీనా అట్ల గరిట(సరాతం)ను స్టౌపై వేడి చేసి తన భర్త ప్రశాంత్ మర్మాంగంపై కాల్చింది. ఆ తర్వాత గ్రామంలో ఎవరికి అనుమానం రాకుండా మృతదేహాన్ని రైల్వేట్రాక్‌పై పడవేయాలని నిర్ణయించుకొని వారికి తెలిసిన మహబూబాబాద్‌కు చెందిన ఆటో డ్రైవర్ రామును పిలిచారు. ఆటో డ్రైవర్‌ను మభ్యపెట్టి మృతదేహాన్ని ఆటోలో రైల్వేస్టేషన్‌కు తరలిస్తుండగా డ్రైవర్ రాముకు అనుమానం వచ్చి, వారిని నిలదీయగా హత్య విషయం బయటపడింది. దీంతో రాము వెంటనే 100 ద్వారా పోలీసులకు, 108కు సమాచారం అందించాడు. 108 సిబ్బంది ప్రశాంత్ మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

సమాచారం అందుకున్న పోలీసులు నిందితులు అమీనా, నూర్జహాన్, అమర్‌భాషాలను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు పంపించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి పోలీసులకు సమాచారం అందించిన ఆటో డ్రైవర్ రామును, కేసు దర్యాప్తును వేగవంతంగా చేసిన ఎస్‌ఐ మురళీధర్‌రాజ్‌ను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

పద్మశ్రీ సమ్మయ్యకు ఘన సన్మానం

దేవరుప్పుల, అక్టోబరు 13: మండలంలోని అప్పిరెడ్డిపల్లెకు చెందిన చిందు యక్షగాన కళాకారుడు, పద్మశ్రీ గడ్డం సమ్మయ్యను ఆదివారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, అలయ్ బలయ్ చైర్మన్ విజయలక్ష్మిలు ఘనంగా సన్మానించి సత్కరించారు. గవర్నర్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరుగనున్న అలాయ్ బలాయ్ కార్యక్రమానికి సమయ్యను ఆహ్వానించగా ఆయన హాజరయ్యారు. కార్యక్రమంలో సమ్మయ్య కుమారుడు హిమగిరి పాల్గొన్నారు.



గడ్డం సమ్మయ్యను సన్మానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, హరియాణా గవర్నర్ దత్తాత్రేయ

పాత కక్షలతో యువకుడిపై కత్తితో దాడి

జఫర్‌గఢ్, అక్టోబరు 13: మండలంలోని కూనూరులో సామల రంజిత్ అనే వ్యక్తిపై ఇదే గ్రామానికి చెందిన ముక్కెర గణేష్ కత్తితో దాడి చేశాడు. ఎస్‌ఐ బానోత్ రాంచరణ్ నాయక్ తెలిపిన ప్రకారం శనివారం సాయంత్రం గ్రామంలో జరిగిన దసరా ఉత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి సామల రంజిత్ వీక్షిస్తున్నాడు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన ముక్కెర గణేష్ పాత గొడవలను మనసులో పెట్టుకుని ఆగ్రహంతో కందుల శివకుమార్, ఇల్లందుల రాజేశ్‌ల సహకారంతో రంజిత్‌పై దాడి చేసి కత్తితో పొడిచి పారిపోయాడు. దీంతో కత్తిపోటుకు గురై కింద పడిపోయిన రంజిత్‌ను చికిత్స నిమిత్తం హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. రంజిత్ తల్లి సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కాగా, యువకుడి పరిస్థితి నిలకడగానే ఉందని బంధువులు తెలిపారు.

గార్లలో జాతీయ జెండా ఆవిష్కరణ

గార్ల, అక్టోబరు 13 : మండల కేంద్రంలోని మసీదు సెంటర్లలో ఎంపీడీవో మంగమ్మ శనివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. తొలుత గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి జెండాను డప్పువాయిద్యాలతో గార్లలోని వీధుల్లో ఊరేగించారు. నైజాం నవాబుల కాలంలో దసరా రోజున నెలవంక ఉన్న నీలిరంగు జెండాను ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుంది. నాటి నుంచి ఏటా దసరా పండుగ రోజు గార్ల మసీదు సెంటర్‌లో జాతీయ జెండాను పట్టణ మొదటి పౌరుడు ఎగర వేస్తారు. దేశంలో ఎక్కడాలేని విధంగా విజయ దశమిరోజు జెండాను ఆవిష్కరిస్తారు. 75 ఏళ్లుగా జెండాను ఎగరవేయడం జరుగుతుంది. 1952లో గార్ల టౌన్ మునిసిపాలిటీకి కాంగ్రెస్ పార్టీ చైర్మన్‌గా మాటేటి కిషన్‌రావు ఎన్నికయ్యాడు. నాడు దసరా రోజున మసీదు సెంటర్‌లో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తుండగా కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ విషయంపై హైకోర్టుకు వెళ్లారు. దైవభక్తికి చిహ్నం మత సామరస్యానికి ప్రతీకగా జాతీయ జెండాను ఎగరవేయాలని తీర్పు ఇచ్చింది. నాటి నుంచి సర్పంచ్ చేతుల మీదుగా దసరా పండుగ రోజు జాతీయ జెండా ఎగరవేయడం జరుగుతుంది. సర్పంచ్‌ల పదవికాలం ముగియడంతో మండల ప్రత్యేక అధికారి ఎంపీడీవో మంగమ్మ చేతుల మీదుగా జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు అజ్మీరా బస్సీలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



ఇమ్మడి వారి నాలుగు తరాల
ఉమ్మడి దసరా వేడుకలు



వరంగల్ ఇమ్మడి పుల్లయ్య నివాసంలో దసరా వేడుకల్లో నాలుగు తరాలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 13: ఇమ్మడి నాలుగు తరాల ఉమ్మడి కుటుంబసభ్యులు దసరా పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. వరంగల్‌లోని ఇమ్మడి పుల్లయ్య నివాసంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో నాలుగు తరాలకు చెందిన సుమారు 70 మంది నూతన దుస్తులు ధరించి చిన్న..పెద్ద అనే తేడా లేకుండా ఆటా..పాటలతో ఆనందోత్సవాల నడుమ దసరా పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి పుల్లయ్య మాట్లాడుతూ...ఇమ్మడి కుటుంబానికి చెందిన నాలుగు తరాల వారు ఉద్యోగ, ఉపాధిరీత్యా ఇతర ప్రదేశాల్లో నివాసముంటున్నప్పటికీ దసరా పర్వదినాన ఒకే చోట పండుగ జరుపుకొని కష్ట..సుఖాలను పంచుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

బయ్యారంలో విందు భోజనం

- కొత్త అల్లుడికి 66 రకాలతో వంటకాలు
- ఆంధ్ర సంక్రాంతి సంప్రదాయం తెలంగాణలోనూ..
- స్వరాష్ట్రంలో ప్రప్రథమంగా దసరాకు శ్రీకారం



బయ్యారం(మహబూబాబాద్ జిల్లా), అక్టోబరు 13 : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా బతుకమ్మ దసరా పండుగను పురస్కరించుకొని బయ్యారంలో ఓ కుటుంబం కొత్త అల్లుడికి రకరకాల వంటకాలతో విందుభోజనం ఏర్పాటు చేశారు. ఆంధ్ర సంక్రాంతి సంప్రదాయాన్ని తెలంగాణలోనూ దసరాకు శ్రీకారం చుట్టిన ఆ కుటుంబం 66 రకాల వంటకాలతో భోజనం ఏర్పాటు చేసి ఔరా.. అనిపించుకున్నారు. వివరాల్లోకి వెళితే..

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన కల్లూరి రమేష్-కల్పన దంపతుల కూతురు శ్వేతకు ఆగస్టు 28న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన వంశీతో వివాహమైంది. తెలంగాణ ఆచార సంప్రదాయం ప్రకారం వివాహమైన తరువాత వచ్చే తొలి దసరా, ఉగాది పండుగలను ఛేదు పండుగలుగా భావించి, అత్త ఇంటి వారు కొత్త అల్లుడిని ఇంటికి తీసుకరారు. దీంతో బయ్యారంలో ఉంటున్న శ్వేత పిన్ని బాబాయి గరిపెల్లి లావణ్య-వేణు కుటుంబం నూతన దంపతులైన శ్వేత, వంశీలను దసరా పండుగకు ఆహ్వానించారు. ప్రతీ ఏడాది ఆంధ్ర రాష్ట్రంలో తొలి సంక్రాంతికి వచ్చే కొత్త అల్లుడికి అత్తింటి వారు రకరకాల వంటకాలతో భోజనం ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గమనంలో ఉంచుకున్న వేణు-లావణ్య దంపతులు తెలంగాణలోనూ ఆంధ్ర తరహా కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని భావించారు. అందులో భాగంగా శనివారం దసరా పండుగకు వచ్చిన కొత్త అల్లుడికి 66 రకాల వంటకాలతో విందుభోజనం ఏర్పాటు చేశారు. వేణు కుటుంబం స్వరాష్ట్రంలో ఇలా నూతన సంప్రదాయానికి శ్రీకారం చుట్టి కొత్త అల్లుడికి విందుభోజనం ఏర్పాటు చేసిన తీరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారి చర్చనీయాంశమైంది.

సాయిబాబా మృతి తీరనిలోటు

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు 13 : ప్రొఫెసర్ సాయిబాబా అకాల మృతి విప్లవోద్యమానికి తీరనిలోటు అని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మండల వెంకన్న అన్నారు. మహబూబాబాద్‌లో ఆదివారం భట్టు అంజయ్య స్మారక భవనంలో సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వెంకన్నమాట్లాడుతూ సాయిబాబాను మతోన్మాద మోదీ ప్రభుత్వం ఏడు సంవత్సరాలకు పైగా మహరాష్ట్ర జైల్లో నిర్బంధించారని పేర్కొన్నారు. గత 15 రోజుల క్రితం అనారోగ్యానికి గురైన సాయిబాబా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందడం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.లింగన్న సామ పాపయ్య, లక్ష్మయ్య, పర్వత కోటేష్, జబ్బార్, యాకయ్య, కృష్ణ పాల్గొన్నారు.

● ప్రొఫెసర్ సాయిబాబా గుండెపోటుతో మృతి చెందడం దేశానికి, అట్టడుగు పేద వర్గాలకు తీరనిలోటు అని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.

కాసం షాపింగ్ మాల్ లక్కీడ్రా విజేత ప్రశాంత్

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 13 : జిల్లా కేంద్రంలోని కాసం షాపింగ్ మాల్‌లో దుస్తులు కొనుగోలు చేసిన విక్రయదారులకు కూపన్‌లు అందజేశారు. పట్టణంలోని షాపింగ్ మాల్‌లో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం డ్రా తీయగా జిల్లా కేంద్రం కాకతీయ కాలనీకి చెందిన ప్రశాంత్ డ్రాలో గెలుపొందగా అతనికి ద్విచక్రవాహనం అందజేసినట్లు షాపింగ్‌మాల్ నిర్వాహకులు తెలిపారు.


కేసముద్రం దగ్ధమవుతున్న రావణుడి బొమ్మ


తొర్రూరులో నిర్వహించిన దసరా వేడుకలో మాట్లాడుతున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


మానుకోటలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ రవీందర్‌రావు

సంబురంగా దసరా

(5వ పేజీ తరువాయి)

పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. వీరభద్రస్వామి దేవాలయంలో జమ్మిచెట్టుకు అర్చకులు పూజలు నిర్వహించారు. ఈ గ్రామస్థులు నూతక్కి నర్సింహరావు, ఎస్.రాజేందర్‌కుమార్, అవిరె మోహన్‌రావు, మేక నాగిరెడ్డి, చిన్నం గణేష్, డైద భద్రయ్య పాల్గొన్నారు.

● గూడూరులో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి వేడుకల్లో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్, హిందు ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిలి శ్రీనివాస్, తహసీల్దార్ శ్వేత, సీఐ కె.బాబురావు, ఎస్సై గిరిధర్‌రెడ్డి, ప్రతినిధులు షైపాల్, కమటం సంతోష్, దారం శ్రీనివాస్, పగిడిపాల దేవేందర్, నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి భీమా పాల్గొన్నారు. మదనాపురంలో దసరా వేడుకలకు బీజేపీ రాష్ట్ర నేత లింగాల సుధీర్‌రెడ్డి ఖడ్గాన్ని బహూకరించారు.


మదనాపురంలో విజయదశమి వేడుకలో ఖడ్గం బహూకరిస్తున్న లింగాల సుధీర్‌రెడ్డి


గూడూరులో రావణవధ


ఉప్పరపల్లి లాల్‌బహదూర్ స్కూల్లో సమావేశమైన పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు


మునిగలవీడు జడ్పీఎస్ఎస్ పాఠశాలలో సమావేశమైన పూర్వవిద్యార్థులు, గురువులు


దంతాలపల్లిలో ఉపాధ్యాయులతో 2001-2002 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కేసముద్రం, అక్టోబరు 13 : మండలంలోని ఉప్పరపల్లి లాల్‌బహదూర్ స్కూల్‌లో 2003-2004 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. కరస్పాండెంట్ జోగు డాంగయ్య, హెచ్‌ఎం భాస్కర్, వచ్చాల సాంబయ్య, వేముల వెంకటేశ్వర్లు, గంధసిరి సోమయ్య, ఇమ్మిరెడ్డి సురేందర్‌రెడ్డి, మహ్మద్ సఫియా, సింగారపు శారద, ఏట్రోజు శాంత, బండారు సునీతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల కుమారస్వామి, తమ్మడబోయిన మురళి, కంకల సుమన్, ముదురు సంతోష్, కొప్పుర సందీప్, కంచ సుజాత, రాజబోయిన స్వప్న పాల్గొన్నారు.

● నెల్లికుదురు : మండలంలోని మునిగలవీడు జడ్పీఎస్ఎస్ 2004-2005 పదో తరగతి బ్యాచ్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పూర్వవిద్యార్థులు పాఠశాల ఆవరణంలో సరస్వతి దేవి విగ్రహన్ని ఏర్పాటు చేశారు. పూర్వపు గురువులను శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఒకచోట సమావేశమై ఆప్యాయతలు అనురాగాలు పంచుకున్నారు. తీపిజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపుగురువులు సుందరాచారి, రమేష్, రాములు, జగన్‌మోహన్, కళ్యాణి, కళాధర్ రాజు, గుంటూరు శ్రీను పూర్వ విద్యార్థులు షాబుద్దీన్, వీరన్న అనిల్, నగేష్, యాకన్న, స్వాతి, సృజన, యాకూబి, కవిత, విజయ పాల్గొన్నారు.


గూడూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సమావేశమైన పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు

● దంతాలపల్లి : నాడు చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేయడం అపురూపమైనదని పెద్దముప్పారంప్రభుత్వ ఉన్నత పాఠశాల కలాన్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. పెద్దముప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2001-2002 బ్యాచ్ విద్యార్థులు సమ్మేళనం ఏర్పాటు చేసుకోని గత విషయాలను గుర్తు చేసుకున్నారు. ఆనాడు పాఠశాలు చెప్పిన ఉపాధ్యాయులతో తమ అనుభూతులను పంచుకున్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన సమావేశంలో తమతమ నేపథ్యాలను వివరించుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు సోమిరెడ్డి, భాస్కరాచారి, ముత్తయ్య, బుచ్చయ్య, విజయ్‌కుమార్, చలపతి, పూర్వ విద్యార్థులు గుర్రం వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, రంజిత్‌కుమార్, శ్రీకాంత్, సుదీర్, సంతోష్, కరుణశ్రీ, సంధ్య ప్రణీత, అనూష, అనిత, మహేష్, లింగన్న, రమణశర్మ తదితరులు పాల్గొన్నారు.

● గూడూరు : గూడూరు బాలుర ఉన్నత పాఠశాలలో 1995-96లో పదో తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుకుని అపూర్వ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. క్రమం తప్పకుండా ప్రతియేట పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకుంటామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఉపాధ్యాయులు వీరబ్రహ్మాచారి, త్రిశూలం, శ్రీధర్, రంగరాజ్, విద్యార్థులు గోవర్ధనం, మురళి, ఎల్లయ్య, సురేందర్, లక్ష్మయ్య, జగన్, నవనీత, అనూరాధ, లక్ష్మి, మణిమాల, నరేష్, వెంకటాచారి, రాజుగౌడ్ పాల్గొన్నారు.

● చిన్నగూడూరు : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 2008-2009 టెన్త్‌బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. తొలుత అప్పటి ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం కోల్పోయిన మిత్రులకు నివాళులర్పించారు. మిత్రుల అందరి సహకారంతో విద్యార్థులకు మినరల్ వాటర్ ప్లాంట్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి

● రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి సీతక్కు విజ్ఞప్తి

మహబూబాబాద్ టౌన్, అక్టోబరు 13 : పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయుల డీఏలను మంజూరు చేయాలని భగత్‌సింగ్ స్టడీ సర్కిల్ అధ్యక్షుడు కల్లెం వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలతో పాటు ఈ కుబేర్ పెండింగ్‌లో ఉన్న జీపీఎస్, టీఎస్ జీఎల్ఐ, సరెండర్‌లీవ్, సప్లమెంటరీ జీతాల బిల్లులు చెల్లించాలని కోరారు. 2024 మార్చినెల నుంచి రిటైర్‌మెంట్ అయిన ఉద్యోగ, ఉపాధ్యాయుల గ్రాట్యుటీ పెన్షన్ కమ్యుటేషన్‌మొ దలగు బిల్లులు కూడా చెల్లించే విధంగా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో సోమ గోవర్ధన్, కొమిరె ఉప్పలయ్య, భావ్‌సింగ్, దోసపాటి మల్లయ్య పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మంజూరు చేయాలి

● ప్రభుత్వ సలహదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, అక్టోబరు 13 :పెండింగ్‌లో ఉన్న ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కాకతీయ యూనివర్సిటీ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి. ఉపేందర్‌రెడ్డి, అసోసియేషన్ బాధ్యులు డాక్టర్ డోలి సత్యనారాయణవిజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మహబూబాబాద్‌లో ఆదివారం సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ. పీజీ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గత మూడు సంవత్సరాలుగా రావాల్సిన ఫీజు రియింబర్సుమెంట్ నిధులు రాకపోవడంతో కళాశాలలు ఎలా నిర్వహించాలని. యాజమాన్యాలు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు బోధించే అధ్యాపకులకు నెల నెల వేతనాలు ఇచ్చేందుకు కూడా డబ్బులు లేక యాజమాన్యాలు అనేక ఒత్తిడికిలోనవుతున్నామని వివరించారు. ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఈనెల 14 నుంచి కళాశాలల్లో నిరవధికంగా మునివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు పరీక్షలు కూడా నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నామని, ఇట్టి విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకువాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్రసాద్, సంపత్, సాగర్‌లు ఉన్నారు.


ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కాకతీయ యూనివర్సిటీ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ బాధ్యులు

కొండా వర్సెస్ రేవూరి

● ఫ్లెక్సీ ఏర్పాటులో తలెత్తిన వివాదం

గీసుగొండ, అక్టోబరు 13 : వరంగల్ జిల్లా గీసుగొండలో కాంగ్రెస్ వర్గవిబేధాలు భగ్గుమన్నాయి. కొండా, రేవూరి వర్గీయుల మధ్య ఆధిపత్య పోరు రచ్చకెక్కింది. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారంలో ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ వివాదం ముదరడంతో ఆదివారంఉద్రిక్త పరిస్థితికి తలెత్తాయి. తమ అనుచరులను పోలీసులు అకారణంగా పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి, కొట్టడంతో పోలీసు స్టేషన్‌కు అటవీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రి కొండా సురేఖ రావడంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి ఆటోలో గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు రావడంతో ఆమె వర్గీయులు, అభిమానులు పెద్దసంఖ్యతో తరలివచ్చారు. దీంతో స్టేషన్ వద్ద తీవ్ర గందరగోళం ఏర్పడింది. కొండా వర్గీయులు స్టేషన్ వద్ద ఎమ్మె ల్యే రేవూరి డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. మంత్రి నేరుగా స్టేషన్‌పై గదిలో పోలీసుల అదుపులో ఉన్న తమ వర్గీయుల వద్దకు వెళ్లి జరిగిన విషయాన్ని ఆరా తీశారు. పోలీసులు తమను కొట్టారని మంత్రికి వారు చెప్పటంతో ఆమె మరింత ఆగ్రహించారు. తమ వర్గీయులను ఎందుకు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కొట్టారు అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. ఫిర్యాదు ఎవరు చేశారు, ఏమని చేశారు, బీర్ సీసాలతో ఎవరు కొట్టారు అని అక్కడ ఉన్న డీసీపీని మంత్రి ప్రశ్న ల వర్షం కురిపించారు. కొట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు అంటూ మండిపడ్డారు. ఫిర్యాదు చేసిన వారిని కూడా స్టేషన్‌కు తీసుకువచ్చి మీరు కొట్టారంటూ డీసీపీపై ఆగ్రహించారు.

స్టేషన్ నుంచే వరంగల్ నగర పోలీసు కమిషనర్ అంబర్‌కిషోర్ ఝాకు ఫోన్ చేసి ఎస్ఐ, సీఐ, డీసీపీలను రిలీవ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గవర్నమెంట్‌లో ఉన్నాను, నేను మినిస్టర్‌ను నా ఫాలోవర్లను, ఎలక్షన్‌లో పనిచేసి ఓట్లేసి గెలిపించిన వారినిఎలా కొడతారు అంటూ సీపీతో వాదించారు. తాన వరకు ఇలాంటివి రానివ్వ వద్దని పలుమార్లు చెప్పినా, మీరు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. అందుకే పోలీస్‌స్టేషన్‌కు రావాల్సి వచ్చిందని సీపీకి ఆమె స్పష్టం చేశారు. కొట్టిన పోలీస్‌లను రిలీవ్ చేసే వరకు పోలీస్‌స్టేషన్ నుంచి కదిలేది లేదని సీఐ కుర్చీలో భీష్మించుకొని కూర్చున్నారు. కొద్ది సేపటికి సీపీ స్టేషన్‌కు చేరుకున్నారు. సీపీ రాకతో అక్కడ ఉన్న కొండా వర్గీయులను అక్కడ నుంచి బయటికి పంపించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారితో సీపీ, మంత్రి ముందు మాట్లాడారు. శాంతించిన మంత్రి స్టేషన్ నుంచి వెళ్లిపోయారు.

దసరా వేడుకల సందర్భంగా గీసుగొండ ధర్మారంలో ఫ్లెక్సీలో కట్టే విషయంలో కొండా, పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణకు దారితీసింది. దసరా శుభాకాంక్షలు తెలిపే ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ఫొటో ఎందుకు పెట్టలేదని కొండా వర్గీయులతో రేవూరి వర్గీయులు వాగ్వాదానికి దిగారు. మరుసటి రోజు ఆఫ్లెక్సీ చినిగి ఉండటంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. రేవూరి వర్గానికి చెందిన పిట్టల అనిల్ తనపై బీరు సీసాలతో దాడి చేశారం టూ కొండా వర్గీయులైనబండి రాజ్‌కుమార్, ముసుకు సురేష్, కూస రాజ్‌కుమార్, చుంచు రాజు, చౌడ శివప్రసాద్, ముసుకు రంజిత్‌కుమార్, మహేశ్వర్, వంశీలపై ఫిర్యాదుచేశాడు. దీంతో కొండా వర్గీయులను స్టేషన్‌కు తీసుకువచ్చి పోలీసులు కొట్టారని ఆరోపిస్తూ ధర్మారం వద్ద ఆదివారం గంట పాటు రాస్తారోకో చేశారు. ఈ విషయాన్ని మంత్రి సురేఖకు స్థానిక నాయకులు సమాచారం అందించడంతో మంత్రికి ఆగ్రహం తెప్పించింది. దీంతో ఆమె పోలీస్‌స్టేషన్‌కు రావటంతో కాంగ్రెస్‌లో రెండు వర్గాల మధ్య పెద్ద దుమారం చెలరేగింది.

సీఐ సీట్లో కూర్చున్న మంత్రి..

ప్రొటోకాల్ వివాదం..

పోలీసులు అదుపులోకి తీసుకున్న తన అనుచరుల కోసం గీసుగొండ పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన పర్యావరణ, అటవీ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సీఐ సీట్లో కూర్చోవటం చర్చనీయాంశంగా మారింది. ఫైర్ బ్రాండ్ అయిన మంత్రి సురేఖ మరో కొత్త సమస్యను కొని తెచ్చుకుంటుందనే చర్చ సాగుతోంది. ప్రొటోకాల్ నిబంధనలప్రకారం సీఐ సీట్లో కూర్చోవచ్చా లేదా అనే అంశం వివాదాస్పదంగా మారింది. మంత్రి సీఐ సీట్లో కూర్చొని తన అనుచరుల ముందే పోలీసు అధికారులతో వాదించటం దుమారంగా మారింది. మంత్రిని కలిసేందుకు స్టేషన్‌కు వచ్చిన సీపీ ముందుగా అక్కడ ఉన్నవారిని బయటికి పంపించి కూర్చున్నారు.

వైభవంగా దుర్గామాత శోభయాత్ర

బయ్యారం, అక్టోబరు 13: నవరాత్రులు పూజలందుకున్న దుర్గాదేవి మాత శోభాయయాత్ర బయ్యారంలో ఆదివారం వైభవంగా కొనసాగింది. స్థానిక గాంధీ సెంటర్, రామాలయం, పోలీస్‌స్టేషన్ ప్రాంతాలలో దుర్గామాత అమ్మవారిని ప్రతిష్ఠించి నవరాత్రులు పూజలు నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు అమ్మవారిని కోలాట నృత్యాలు నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించి శివారులోగా ఆలిగేటిలో నిమజ్జనం చేశారు.

● గార్ల : మండల కేంద్రంలో శ్రీదుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలను పురష్కరించుకొని తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం కోసం వైభవంగా శోభయాత్ర నిర్వమించారు. దుర్గామాత విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మ ఒడి సాగనంపారు. పట్టణ పుర వీధుల్లో డీజే డప్పుచప్పుళ్లతో నృత్యాలు చేస్తూ కుంకుమ చల్లుకుంటూ దేవతలను నిమజ్జనానికి తరలించారు.

నరేశ్‌రెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శ

మరిపెడ, అక్టోబరు 13 : సీనియర్ నేత నూకల నరేశ్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వవిప్ రాంచందర్‌నాయక్ ఆదివారం పురుషోత్తమాయగూడెం వెళ్లి పరామర్శించారు. కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

కొమురవెల్లి మల్లన్న ఆలయానికి శంకుస్థాపన

మహబూబాబాద్ రూరల్, అక్టోబరు13 : మాధవాపురంలో యాదవ కులస్థులు నూతనంగా నిర్మిస్తున్న కొమురవెల్లి మల్లన్న ఆలయానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఆదివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యాదవ కులస్థులు ఐక్యంగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామస్థులు మద్ది వెంకట్ రెడ్డి, నూకల రవి, ముత్యాల వెంకన్న, నూకల రాజేందర్, లింగన్న, బంటు అంజయ్య, సురేష్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరి మృతి

బయ్యారం, అక్టోబరు 13 : ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలైన ఘటన మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాజీపేటకు చెందిన వెంకటేశ్ (45) స్థానిక గట్టుముఖాంబిక ఆలయానికి వెళ్లి తిరిగి బాలాజీపేట గ్రామానికి ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇర్సులాపురం గ్రామానికి చెందిన మరోవ్యక్తి బయ్యారం నుంచి ద్విచక్ర వాహనంపై ఇర్సులాపురం వెళ్తున్నాడు. మార్గమధ్యలోని ఇర్సులాపురం క్రాస్‌రోడ్ టెంకమెత్తల సమీపంలోకి రాగానే ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్‌ను చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య మమత, ఇరువురు పిల్లలు కలరు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. కాగా, ఈ ప్రమాదంలో మరో వ్యక్తికి కూడా గాయాలైనట్లు తెలిసింది.

కత్తితో మామపై అల్లుడు దాడి

చిన్నగూడూరు, సెప్టెంబరు 13 : ఉగ్గంపల్లిలో దసరా రోజున మామపై అల్లుడు కత్తితో దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడి కుమారుడు ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం. తమ గ్రామానికి చెందిన వరుసకు బావ అయిన దాసరి యాకన్న పోలీసుల ఎదుట గ్రామస్థులు చూస్తుండగా తనతండ్రి బీసు రమేష్‌ను కత్తితో మూడుచోట్ల పొడిచి, మళ్లీ పోలీసు వాహనం ఎక్కాడని తెలిపారు. తమ ఇంటికి వచ్చి గోడళ్లతో దాడి చేశారని ఆరోపించారు. గాయాలతో ఉన్న తండ్రిని జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ కుడా కొంతమంది వ్యక్తులు వచ్చి దాడి చేసి భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఈ విషయంపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోయారు. కాగా, స్థానిక ఎస్సై ఝాన్సీని చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించలేదు.

స్నేహితుని పిల్లల చదువుకు సహాయం


కాట్రపల్లిలో మిత్రుడి పిల్లల చదువు కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న స్నేహితులు

కేసముద్రం, అక్టోబరు 13 : మండలంలోని కాట్రపల్లిలో గొట్టె శ్రీనివాస్-లత దంపతులు కొన్నేళ్ల క్రితం మృతి చెందగా వారి కూతురు స్నిగ్ధసిరి లాపస్టియర్, కుమారుడు సాత్విక్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా స్నేహితులు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. గొట్టె శ్రీనివాస్‌కు చెందిన స్థానిక గీతాంజలి హైస్కూల్ 2000-2001 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఆయన పిల్లల చదువు కోసం రూ.40వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో వేలం సందీప్, రైల్వే సీఐ బుర్ర సురేష్, బండారు నరేష్, బుద్ధ క్రాంతి, చింతనూరి మమత, సుజాత, రజియ పాల్గొన్నారు. ఈ పిల్లల ఉన్నత విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు కళాశాల ఫీజులను తామే చెల్లిస్తామని వారు తెలిపారు.

వేంకటేశ్వర స్వామి విగ్రహాలు తరలింపు

గార్ల, అక్టోబరు 13 : వేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం నేటి నుంచి ఈనెల 16వరకు జరిగే కల్యాణ మహోత్సవాలకు గార్ల నుంచి ఆదివారం ఉత్సవ ఉగ్రహాలను తరలించారు.గార్లలోని దేవాలయంలో శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వరస్వామి విగ్రహాలను మేళా తాలాలతో భక్తులు ప్రత్యేక శకటంపై ఊరేంగించి దేవాలయానికి తరలించారు. మాజీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్, గ్రామపెద్దలు మల్లం నరేందర్, పర్చురి కుటుంబరావు, పల్లఖండం రమేష్‌బాబు, కందునూరి ఉపేందర్ పాల్గొన్నారు.


వాలీబాల్ మాజీ కోచ్ భిక్షపతికి ఆర్థిక సహాయం అందజేస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

వాలీబాల్ కోచ్ భిక్షపతికి లయన్స్‌క్లబ్ ఆర్థిక సహాయం

● 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

ఇనుగుర్తి, అక్టోబరు 13 : మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ మాజీ కోచ్ సట్ల భిక్షపతికి కేసముద్రం లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ ఆధ్వర్యంలో రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. 'పూటగడవని స్థితిలో క్రీడా కుసుమం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో గతనెల 30న ప్రచురితమైన కథనం ద్వారా భిక్షపతి పరిస్థితిని తెలుసుకొని ఈ సహాయాన్ని అందించినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాలోత్ చిన్నమంగ్యానాయక్, నవనందుల శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, పూజరి వెంకటేశ్వర్లు, బొర్ర శ్రీనివాస్, కూటికంటి మధు పాల్గొన్నారు.

రూ.70,116లకు అమ్మవారి కరెన్సీ హారం వేలం

కేసముద్రం, అక్టోబరు 13 : కేసముద్రం స్టేషన్ ఆర్యవైశ్య భవన్‌లో దేవీ నవరాత్రిఉత్సవాల్లో అమ్మవారికి అలంకరించిన కరెన్సీ హారాన్ని కేసముద్రం విలేజికి చెందిన రామడుగు ధర్మాచారి రూ.70,116లకు దక్కించుకున్నాడు. శనివారం రాత్రి నిర్వహించిన ఈ వేలం అనంతరం ధర్మాచారికి కరెన్సీ హారాన్ని నిర్వాహకులు అందజేశారు. ఆదివారం అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించి అనంతరం విజయవాడ కృష్ణానదిలో నిమజ్జనం చేవారు.

మటన్ దుకాణ యాజమానులపై చర్యలు తీసుకోవాలి : బీజేపీ

గూడూరు, అక్టోబరు 13 : మటన్ దుకాణ యాజమానులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మాజీజిల్లా కార్యదర్శి బత్తుల లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గూడూరులో ఆదివారం ఆయన మాట్లాడుతూ మటన్ దుకాణ యాజమానులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. గూడూరులో మటన్ విక్రయదారులు నాణ్యత ప్రమాణాలకు తీరోదకాలు ఇస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంపై వెటర్నరీ, గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించినా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఈ విషయంపై సోమవారం కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.